# వికలాంగుల హక్కులను ఉల్లంగించి, అసమానతలను పెంచే కేంద్ర బడ్జెట్






## 0.0286 శాతం నిధులతో వికలాంగుల అభివృద్ధి ఎలా సాధ్యం?

### షాద్ నగర్ ఎంపీడీవో ఎదుట కేంద్ర బడ్జెట్ ఎన్.పి.ఆర్.డి ఆధ్వర్యంలో పత్రాలను దగ్ధం

### వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి02:** రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్202627 వికలాంగుల హక్కులను ఉల్లంఘిస్తూ, సమాజంలో అసమానతలను మరింత పెంచుతోందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట కేంద్ర బడ్జెట్ దివ్యాంగులకు మొండి చేయి చూపిందని నిరసన వ్యక్తం చేస్తూ, కార్యకర్తలతో కలిసి కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు.అదేవిధంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, షాద్నగర్ డివిజన్ కన్వీనర్ సీన్ నాయక్ మద్దతు తెలుపుతూ .... అన్ని వర్గాలకు ఈ బడ్జెట్ తీరని కోతను మిగిలించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పునర్ ఆలోచనతో రైతులకు, కార్మికులకు , దివ్యాంగులకు , బడ్జెట్ పెంపొందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 202627 కూడా గత బడ్జెట్ల మాదిరిగానే కార్పొరేట్ అనుకూల, ధనిక వర్గాలకు మేలు చేసే విధానాన్నే కొనసాగిస్తోందని, ఇది అసమానతలను, ఉపాంతీకరణను మరింత తీవ్రతరం చేస్తోందన్నారు.వికలాంగుల విషయంలో ఈ బడ్జెట్ కేవలం నిర్లక్ష్యమే కాకుండా, వారి హక్కులను చురుకుగా తిరస్కరించినట్లేనని విమర్శించారు.వికలాంగుల హక్కుల చట్టం2016 (ౌాషణ ాాషి) ప్రకారం వికలాంగులకు సమానత్వం, వివక్షలేని జీవితం, సంపూర్ణ సామాజిక భాగస్వామ్యం కల్పించడం భారత రాష్ట్రానికి చట్టబద్ధమైన బాధ్యత అని గుర్తు చేశారు.ఈ చట్టం సమ్మిళిత విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి, సామాజిక భద్రత, అందుబాటులో ఉన్న గృహాలు, రవాణా, ప్రజా సేవల హక్కులను స్పష్టంగా హామీ ఇస్తుందని తెలిపారు.అయితే తాజా బడ్జెట్‌లో ఈ హక్కులను అమలు చేయాలనే గంభీరత ఎక్కడా కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వికలాంగుల సాధికారత శాఖ (ఐజ్బూాషణ)కు స్వల్పంగా కేటాయింపులు పెరిగినట్లు చూపించినప్పటికీ, మొత్తం కేంద్ర బడ్జెట్‌లో వాటి వాటా కేవలం 0.0286 శాతం మాత్రమే, ఇది GDPలో సుమారు 0.008 శాతానికి కూడా మించదని వెల్లడించారు. ఇంత స్వల్ప నిధులతో వికలాంగుల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు.దివ్యాంగ్జన్ కౌశల్ యోజన పేరుతో ప్రకటించిన పథకం, గతంలో విఫలమైన నైపుణ్య శిక్షణ పథకాలనే మళ్లీ ప్యాకేజింగ్ చేసినదేనని విమర్శించారు. ఈ పథకాల ద్వారా నిజమైన ఉపాధి కల్పన జరగడం లేదని, నిధులు ఎక్కువగా శిక్షణా సంస్థలకే పరిమితమవుతున్నాయని తెలిపారు.అలాగే దివ్యాంగ్జన్ సహారా యోజన కూడా కొత్తదేమీ కాదని, గతంలో ఉపసంహరించుకున్న సహాయ పథకాలను తిరిగి పేరు మార్చి ప్రకటించడమేనని అన్నారు.మరోవైపు, వికలాంగుల హక్కుల చట్టం అమలుకు సంబంధించిన పథకాలకే నిధులు తగ్గించడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం వంటి కీలక రంగాలకు బడ్జెట్‌లో కోతలు విధించడం వల్ల వికలాంగులు మరియు వారి కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటాయని హెచ్చరించారు.పాఠశాలలకు ప్రాప్యత లేకపోవడం, ఖరీదైన వైద్యం, ఆకలి, అసురక్షిత గృహాలు, జీవనోపాధి అస్థిరత వంటి సమస్యలు మరింత పెరుగుతాయని అన్నారు.ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం వైకల్యం కలిసిపోయిన పరిస్థితుల్లో ఈ కోతలు దివ్యాంగులను తీవ్రంగా దెబ్బతీస్తాయని తెలిపారు.ఇందిరా గాంధీ వికలాంగుల పెన్షన్ పథకంలో 2012 నుండి నెలకు ₹300గా ఉన్న పెన్షన్‌లో ఇప్పటివరకు ఎలాంటి పెంపు జరగకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.మూలధన వ్యయాలలో కోతల వల్ల అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, రవాణా, సహాయక సాంకేతిక పరిజ్ఞానాలపై పెట్టుబడులు నిలిచిపోయాయని, ఇవన్నీ ౌాషణ చట్టం ప్రకారం తప్పనిసరిగా అమలు చేయాల్సిన అంశాలేనని గుర్తు చేశారు. ప్రాప్యత అనేది ఖర్చు కోతలకు బలి కావాల్సిన అంశం కాదని స్పష్టం చేశారు.కేంద్రం నుంచి తగ్గిన నిధుల బదిలీలు, బలహీనమైన +ూ వసూళ్ల కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్లు, పునరావాసం, మద్దతు సేవల అమలులో ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నాయని తెలిపారు. దీని ప్రభావం నేరుగా వికలాంగులపై పడుతోందన్నారు.వికలాంగుల కోసం ఆర్థిక మంత్రి చెబుతున్న ఆర్థిక క్రమశిక్షణ అంటే సంక్షేమ పథకాల క్షీణత, ప్రజా సేవల బలహీనత, జీవన వ్యయాల పెరుగుదలేనని తీవ్ర విమర్శ చేశారు. కార్పొరేట్లకు, సంపన్నులకు పన్ను రాయితీలు ఇస్తూనే, వికలాంగుల హక్కులను అమలు చేసే ఖర్చులను క్రమంగా తగ్గించడం అన్యాయమన్నారు.వికలాంగుల హక్కులను ఉల్లంఘించే,అసమానతలను పెంచే ఈ బడ్జెట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని స్పష్టం చేస్తూ, ఖర్చు కోతలను తక్షణమే రద్దు చేయాలని, ౌాషణ చట్టం అమలుకు గణనీయంగా నిధులు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్ చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు శీను నాయక్ మాట్లాడుతూ...2005 నాటి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి, కొత్త నిబంధనల పేరుతో గ్రామీణ పేదల పని హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ ఆరోపించారు. బడ్జెట్ కోతలు, సాంకేతిక అడ్డంకులతో పేదలకు ఉపాధి దూరం చేస్తున్నారని తెలిపారు.దేశవ్యాప్తంగా రైతులు, దళితులు, గిరిజనుల భూములను కార్పొరేట్లకు కట్టబెడుతున్నా న్యాయస్థానాలు మౌనంగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. భూ సంస్కరణలు అమలు కాకపోవడం వల్ల వ్యవసాయ కార్మికులు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతున్నారని పేర్కొన్నారు.దళితులు, గిరిజనులపై దాడులు పెరుగుతున్నా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు.రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు కోర్టులు ప్రభుత్వాలపై కఠిన ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఈ నిరసనలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు నెహ్రూ,ఈశ్వరయ్య, కూరమయ్య, వెంకటమరణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 2:** నార్కట్ పల్లి మండలం నెమ్మాని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కర్నాటి వెంకన్న గౌడ్ తండ్రిగారైన అంజయ్య గౌడ్ దశదిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఈ కార్యక్రమంలో అమ్మనబోల్ సర్పంచ్ కొంపెల్లి సైదులు వెల్లంల సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య ఔరవాణి సర్పంచ్ పరమేష్ చిన్న తుమ్మల గూడెం సర్పంచ్ మహేష్ తొండ్లయి సర్పంచ్ చింత శరత్ షాపెల్లి సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## తీవ్రంగా ఖండిస్తున్నాం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 2:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పైన వైఎస్ఆర్సిపి నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలనీ తీవ్రంగా ఖండించిన రామన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం ఫజల్ పోచబోయిన మల్లేష్ యాదవ్ బత్తుల సత్తయ్య కట్ట మహేందర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఉచిత మంచినీటి పంపిణీ




**తొలి అక్షరం/మిర్యాలగూడ ఫిబ్రవరి02:** వేములపల్లి మండల కేంద్రంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అత్యంత ప్రతిష్టాత్మక దైవం గంగమ్మ తల్లి జాతరలో వేదశ్రీ జువెలర్స్ అండ్ బ్యూటీ పార్లర్ యాజమానీ జిల్లేపల్లి లిఖిత సంతోష్ లు సుమారు 9000 మందికి ఉచిత మంచినీటినీ పంపిణీ చేశారు.

## అన్న విజయం కోసం తమ్ముడు మొక్కు.. కాలినడకన శివయ్య సన్నిధికి

**తొలి అక్షరం/మాడుగులపల్లి/ఫిబ్రవరి:2:** తన అన్న వదిన సర్పంచ్ అభ్యర్థి విజయం సాధించాలని కోరుకుంటూ తమ్ముడు మొక్కుకున్న మొక్కును చెల్లించుకున్నాడు. మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన కూరేళ్ల నాగమణి వెంకట చారి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించారు . అన్న గెలిస్తే కాలినడకన వచ్చి దర్శించుకుంటానని శివయ్యకు



మొక్కుకున్నా తమ్ముడు కూరేళ్ల నాగచారి సోమవారం నాడు సుమారు 60 కిలోమీటర్ దూరం కాలినడకన చెరువు గట్టు శివయ్య సన్నిధికి వెళ్లి స్వామివారికి ముక్కులు చెల్లించు కున్నారు. అన్నపై ఉన్న ప్రేమ అభిమానులను చాటుకున్న ఈ తమ్ముడిని చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## బోడుప్పల్ వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**తొలి అక్షరం /మేడిపల్లి/ ఫిబ్రవరి 2:** బోడుప్పల్ సర్కిల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ బోడుప్పల్ 12వ ఇంస్టాలేషన్ కార్యక్రమం హోటల్ సంపూర్ణ లో జరిగింది.వాసవి క్లబ్ బోడుప్పల్, వాసవి క్లబ్ వనితా బోడుప్పల్, వాసవి క్లబ్ యూత్ బోడుప్పల్ నూతన కార్యవర్గం, ప్రమాణ స్వీకార మహోత్సవం మూడు క్లబ్బులకు అధ్యక్షులు అప్పన్న సుబ్రహ్మణ్యం, అప్పన్న పద్మజ, అప్పన్న సాహితీ అధ్యక్షులుగా ఎన్నుకొని ప్రమాణస్వీకారం జరిపించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త మాశెట్టి ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా దాదాపు 70 కోట్ల రూపాయలు సమాజ శ్రేయస్సు కొరకు ఖర్చు చేస్తున్నామన్నారు. వాసవి క్లబ్ బోడుప్పల్ చార్టెడ్ ప్రెసిడెంట్ సిద్ది రాజేందర్ నేతృత్వంలో 11 సంవత్సరాల నుండి విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వాసవి మాత దీవెనలతొ కులామతాలకు అతీతంగా అన్నదాన కార్యక్రమాలు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు మజ్జిగ పంపిణీ, పేదలకు నిత్యావసర వస్తువులు ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నూతన ంగా ఏర్పడిన కార్యవర్గం సేవా కార్యక్రమాలలో ముందుండాలని, తీసుకున్న పదవికి తగిన న్యాయం చేయాలని సేవా కార్యక్రమాలు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేందర్, సిద్ది రాజేందర్, శ్రీనివాస్ గుప్తా, పల్లె నరేందర్ మోహన్ గుప్తా,సతీష్, ప్రగతి, హారిక, పద్మజ, స్వరూప, కవిత, శిరీష, లత మరియు వాసవి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ద

## గుండెపోటుతో జర్నలిస్టు మృతి

### • సురేష్‌కు నివాళులర్పించిన జర్నలిస్టులు

**తొలి అక్షరం/తల్లాడ, ఫిబ్రవరి 2 :** తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన మన ప్రగతి రిపోర్టర్ అద్దంకి సురేష్ కు తల్లాడ మండల జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు. తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు సురేష్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిపోర్టర్ గా మండలానికి సురేష్ అందించిన సేవలను వారు కొనియాడారు. సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, కార్యదర్శి ఎం జయరాజు, గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి .ముస్తఫా, మునుకూరి అప్పిరెడ్డి, మేడి నాగబాబు, రుద్రాక్ష నరసింహ చారి, అద్దంకి ప్రసాదు పాల్గొన్నారు.

## ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫాం పంపిణీ

### • చేసిన స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడు మెట్టుపల్లి ఐలయ్య






**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 2:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయులు మెట్టుపల్లి ఐలయ్య ఈ విద్యా సంవత్సరంలో 6,7, 8 తరగతులలో నూతనముగా పాఠశాలలో చేరిన 30 మంది విద్యార్థులకు 15వేల రూపాయల విలువగల స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శ్రీదేవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్ ఇవ్వడం చాలా సంతోషదాయకమని ఐలయ్య ని అభినందించడం జరిగింది. ఇటువంటి సేవా దృక్పదమును విద్యార్థులు అందరూ చిన్నతనం నుండే అలవర్చుకున్నట్లయితే పెరిగి పెద్దయిన తర్వాత ఉన్నత స్థానాలలో ఉన్నప్పుడు ఇంకా ఎంతో గొప్పగా సమాజ సేవ చేయడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భముగా విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరుటకు తల్లిదండ్రులకు తెలియజేయాలని ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు ప్రభుత్వ పరంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్నది కాబట్టి వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలలో పెరిగేటట్లు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ మరియు ఉన్నత పాఠశాల నెక్కొండ ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి,లక్ష్మణ్ ఉమ కుబ్రా ఉప్పలయ్య వెంకటేశ్వర్లు విజయలక్ష్మి తిరుపతి అన్నపూర్ణ మరియు లక్ష్మి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

